2 లో..



## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 07 డిసెంబర్ 2025 పేజీలు : 14

## దేవరకొండలో ముఖ్యమంత్రి భారీ

# బహిరంగ సభ

దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

20 కోట్ల వ్యయంతో దేవరకొండని అభివృద్ధి చేస్తా

తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలబెడతం

సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేస్తా

అన్ని ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా కృషి చేస్తా

ఎమ్మెల్యే బాలు నాయక్ ని ఇలాగే ఎల్లప్పుడూ ఆశీర్వదించండి

ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

2 లో..



## శిక్షణ తరగతుల అకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ఆలేరు డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఎన్నిక పేజ్ 1 పోలింగ్ శిక్షణ కేంద్రం జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఆర్వోలు పిఓలు తదితరులు పాల్గొన్నారు

## సాక్షి ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్‌కు సైమా అవార్డ్

**నల్గొండ డిసెంబర్ 6(ప్రజా జ్యోతి)**

సౌత్ ఇండియన్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బెంగళూరులోని మాల్ ఆఫ్ ఏసియా లో జరిగిన సైమా అవార్డ్స్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా కు చెందిన సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ కు కరా?టక రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి కే హెచ్ మునియప్ప, కార్మిక శాఖ మంత్రిసంతోష్ లాట్, తమిళనాడు శివగంగ పార్లమెంట్ సభ్యుడు,కార్తీ చిదంబరం, చిత్రదుర్గ బువి మఠం సిద్ధి రామేశ్వర స్వామీజీ, చేతుల మీదుగా అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు ప్రెస్ క్లబ్ కార్యదర్శి శివకుమార్ బెల్లి తట్టే, సైమా అధ్యక్షుడు ఆదినారాయణమూర్తి, జనరల్ సెక్రెటరీ ఎన్ కె స్వామి తదితరులు పాల్గొన్నారు.





## ప్రలోభాలకు లొంగకుండా .. ఓటు హక్కును వినియోగించుకోండి

2

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్

రాజాపేట, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి) ఎన్నికలను పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శనివారం రాజాపేట మండల కేంద్రంలోని రెండు ఉన్నత పాఠశాలలో దాదాపు 250 మంది ఉపాధ్యాయులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి, మండల అభివ ృద్ధి అధికారి నాగవేణి, మండల రెవెన్యూ అధికారి ఇంద్రకర్ అనిత, మండల విద్యాధికారి చందా రమేష్, ప్రధానోపాధ్యాయులు, మండల పర్యవేక్షకులు మండల సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది.



# నల్గొండ పట్టణంలో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

**నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**



**నల్గొండ టౌన్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని ఈరోజు నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.మర్రిగూడ బైపాస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్ లు బొజ్జ శంకర్, ఏర్పుల రవి, ఖయ్యూం బేగ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కత్తుల సహదేవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మల నాగిరెడ్డి, గురుజ వెంకన్న గౌడ్, బొజ్జ గోపి, బొజ్జ లక్ష్మీనారాయణ, మాలే చంద్రారెడ్డి, బొజ్జ ఖతర్నాక్, కొప్పుల సైదులు, బొజ్జ పాండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా.. ఓటు హక్కును వినియోగించుకోండి...

**నూతనకల్.. డిసెంబర్ 06 ప్రజా జ్యోతి :**

రానున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నియామాలు అమల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో జిల్లా పోలీస్ కళాబ ృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించామని స్థానిక ఎస్సై నాగరాజు తెలిపారు.. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఎన్నికల ప్రాముఖ్యత గురించి అర్థమయ్యేలా పోలీస్ కళాబ ృందం కళాకారులచే ఆటపాట సంస్క ృతి కార్యక్రమాలు నిర్వహించామని ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు గాని అనుచిత పోస్టులు గాని చేయవద్దని అలా చేసిన వారిపై చట్టారీత చర్యలు తీసుకుంటామని తెలిపారు.. శాంతిభద్రతలకు విగాదం కలిగించకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య గోపయ్య చారి క ృష? గురులింగం సత్యం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# దేవరకొండలో ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ

**దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**20 కోట్ల వ్యయంతో దేవరకొండని అభివ ృద్ధి చేస్తా**

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం**

**తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలబెడతం**

**సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేస్తా**

**అన్ని ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా క ృషి చేస్తా**

**తండాలను అభివ ృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం**

**ఎమ్మెల్యే బాలు నాయక్ ని ఇలాగే ఎల్లప్పుడూ ఆశీర్వదించండి**

**ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**



నల్గొండ (దేవరకొండ) డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) ప్రతినిధి: ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి హాజరై సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక మెప్మా మహిళా సంఘాలకు 11 కోట్ల 33 లక్షల 46వేల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో, గంజాయిని అరికట్టడంలో, విద్య, వైద్యం, తదితర రంగాలలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. డిసెంబర్ 8, 9 తేదీలలో మహేశ్వరంలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో తెలంగాణ అభివ ృద్ధి ,సంక్షేమాలను ప్రపంచానికి కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివ ృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, దేవరకొండ నియోజకవర్గానికి నర్సింగ్ కళాశాలను ఇస్తామని, ఇందుకుగాను వెంటనే అంచనాల రూపొందించి పంపించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. దేవరకొండ నియోజకవర్గం లో తండాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కు రహదారులు నిర్మించేందుకు అలాగే ఇతర అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి ,అలాగే రోడ్లు ,భవనాలు, పంచాయతీరాజ్ శాఖ మంత్రులను దేవరకొండ కు పంపించి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కోరిన విధంగా దేవరకొండ అభివ ృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించేలా పంపిస్తామని తెలిపారు. గిరిజనులు అత్యధికంగా ఉండే దేవరకొండ, అచ్చంపేట ప్రాంతాలలో మద్దిమడుగును పుణ్యక్షేత్రంగా అభివ ృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసుకుందామని అన్నారు. దేవరకొండ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివ ృద్ధికి గతంలో నిధులు ఇవ్వడం జరిగిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయ పనులను పూర్తి చేసినందుకు రానున్న ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు .దేవరకొండ జూనియర్ కళాశాల అభివ ృద్ధికి 6 కోట్ల నిధులు ఇస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెండ్లిపాకల తో పాటు, అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు ఈ అసెంబ్లీ హాయంలోనే పూర్తి చేస్తామని, అలాగే ఎస్ఎల్ బి సీని, డిండిని పూర్తి చేస్తామని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం వల్ల రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు బాగుపడుతున్నాయని ఆయన చెప్పారు. అవసరమైన, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ అభివ ృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదని, దేవరకొండ నియోజకవర్గం అభివ ృద్ధికి తన వంతు క ృషి చేస్తామన్నారు .రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ 2 ఏళ్లలో దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివ ృద్ధి ,సంక్షేమం కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయని అన్నారు. నల్గొండ జిల్లాలోని రెండు లక్షల 50000 మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, జిల్లాలో లక్ష రేషన్ కార్డులు ఇచ్చామని, ధాన్యం కొనుగోలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని తెలిపారు. రానున్న మూడేళ్లలో ఎస్ఎల్బీ సీ టన్నెల్ను తప్పనిసరిగా పూర్తి చేస్తామని, డిండి ప్రాజెక్టుకు 1800 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టామని, అలాగే దేవరకొండ నియోజకవర్గం లో పెండ్లిపాకల, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ లాగానే దేవరకొండను రెండవ కోడంగల్ గా చూసుకోవాలని కోరారు. దేవరకొండ నియోజక వర్గానికి రహదారులు మంజూరు చేయాలని కోరారు.ఇటీవలే 254 కోట్లతో హ్యాం రోడ్లు మంజూరు కాగా, రాష్ట్రవ్యాప్తంగా 11 వేల కోట్లతో రోడ్లకు టెండర్లు పిలిచామని, రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న దేవరకొండ, అచ్చంపేట అభివ ృద్ధికి ప్రత్యేక ద ృష్టి నిలపాలని, దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుంచి 200 పడకులకు స్థాయి పెంచాలని కోరారు దేవరకద్ర శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుండి 200 పడకలకు పెంచాలని, దేవరకొండకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేయాలని, పెండ్లి పాకలతో పాటు ,ఇతర పెండింగ్ లిఫ్ట్ ఇరిగేషన్లు అన్ని పూర్తి చేయాలని, దేవరకద్ర జూనియర్ కళాశాలకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని, నియోజకవర్గంలో 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి పెంచడంతోపాటు, అవసరమైన చోట నూతన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిఐ మంజూరు చేయాలని, దేవరకొండలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఇదివరకే 11 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అది మధ్యలోనే ఆగిపోయిందని , ఎస్డిఎఫ్ నిధులనుండి నిధులు మంజూరు చేసి దేవాలయం పూర్తిచేయాలని, మైనార్టీ ఉర్దూ మీడియం పాఠశాల మంజూరు చేయాలని, నియోజకవర్గంలోని తాండ నుండి మండలాలకు, మండలం నుండి జిల్లా కేంద్రానికి రోడ్లు మంజూరు చేయాలని ,ఇందుకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, కొత్తగా మంజూరైన మూడు మండలాలలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు భవనాలు ఇవ్వాలని, విద్యాపారంగా దేవరకొండను అభివ ృద్ధి చేయాలని ,మిషన్ భగీరథ తాగునీరు దేవరకొండకు రావడం లేదని, ప్రత్యేకంగా మిషన్ భగీరథ ద్వారా డిండి , చందంపేట మండలాలలో తాగునీటిని సరఫరా చేయాలని కోరారు .రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీక ృష?, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు ఉన్నారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రిని పూర?కుంభం మొమెంటుతో శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ మున్సిపాలిటీలో 13 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ వార్డులలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీలోని 7 ,9 ,10 వార్డులలో రెండున్నర కోట్ల రూపాయలతో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన .1 వ వార్డు నుండి 20 వ వార్డులకు వరకు 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి డ్రైన్లకు, రెండు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ తో సహా స్టేడియం అభివ ృద్ధి పనులకు,మరో రెండు కోట్ల రూపాయల వ్యయంతో 19వ వార్డులో ఉన్న బిఎన్ ఆర్ పార్కు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రి 11 కోట్ల 33 లక్షల 46 వేల రూపాయల విలువ గల బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళ సంఘాలకు అందజేశారు.

# ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ్ల (మేకల )శ్రీలత ఉపేందర్



**ఆలేరు డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

స్థానిక ఎన్నికలలో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకే ప్రజల శ్రేయస్సు కోసం ముందుకు వస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ్ల ( మేకల) శ్రీలత ఉపేందర్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు అందుకు ఓటర్లు మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆరే ప్రశాంత్, వెంకట నరసింహారెడ్డి, శివ గణేష్ ,సాంబరాజు, నర్సింగరావు కృష? హరి, రజిత ,కళ్యాణి ,స్వర?లత, కృష? హరి ,శ్రీను పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## స్వతంత్ర అభ్యర్థి తుంగ చంద్రకళ కుమార్

**ఆలేరు డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

స్థానిక సంస్థ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తుంగ చంద్రకళ కుమార్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీగా



సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయానని ఇప్పుడు అవకాశం రావడంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని అందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగ సుష్మిత,గడిపే మలయ,పొద్దుటూరి రమేష్,ఎర్ర యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేశాం ఆశీర్వదిస్తే ఇంకా చేస్తాం

**ఆలేరు డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

గత పది సంవత్సరాలుగా గ్రామంలో సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసిందని ఇప్పుడు సర్పంచిగా ఆశీర్వదిస్తే ఇంకా అభివృద్ధి చేయడానికి ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పరిదే మమత సంతోష్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో ఇంటింటి కిఎన్నికల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్, మామిడా అంజయ్య, శీలం రామ్ రెడ్డి, ఆరె బాలరాజు, కరిక మల్లేష్, మహేందర్, పరుశరాములు ,నరేష్, సత్తెమ్మ, దేవేంద్ర, స్వప్న, కమల, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు

## ఎమ్మెల్యే ఒకరికి..ఎమ్మెల్సీ మరొకరికి సై అన్నారు పలుచోట్ల రెబెల్స్ పోటీ



**మిర్యాలగూడ, డిసెంబర్ 06,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ కాంగ్రెస్ లో ఆధిపత్య పోరు కొనసాగుతుంది.. మేము కలిసే ఉన్నాం అని చెబుతున్నప్పటికీ.. ఎమ్మెల్యే ఎమ్మెల్సీల వర్గ పోరు అప్పుడప్పుడు బయటపడుతూనే ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల కేటాయింపులో పలు గ్రామాలలో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరే అంటూ ప్రకటించగా ఎమ్మెల్సీ మరో అభ్యర్థికి మద్దతు ప్రకటించడంతో ఈ విషయం మరోసారి బయటపడినట్లయ్యింది. నియోజకవర్గంలో ముఖ్యంగా దామరచర్ల మండలంలోని వీర్లపాలెం, దామరచర్ల గ్రామాలలో ఈ విషయం బహిర్గతమయ్యింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దామరచర్ల నుండి బంటు రేణుక శ్రీ నామినేషన్ దాఖలు చేయగా, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తమకు అభయం ఇచ్చాడంటూ ఘని షాహిద్ తన భార్య షేక్ సుల్తానా చేత నామినేషన్ దాఖలు చేయించారు. వీర్లపాలెంలో మొదటి నుండి కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ శ్రావణి అంటూ నామినేషన్ దాఖలు చేయగా, ఎమ్మెల్సీ అభయం ఇచ్చాడంటూ కొడావత్ లలిత నామినేషన్ వేసింది. ఈ క్రమంలో నామినేషన్ల ఉపసంహరణల సమయం ముగిసినప్పటికీ రెబల్ అభ్యర్థులు విత్ డ్రా కాకపోగా, ఎమ్మెల్యే దామరచర్లలో బంటు రేణుక శ్రీ ని, వీర్లపాలెంలో నేనావత్ శ్రావణిని కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రకటించగా, తమను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రకటించారంటూ దామరచర్లలో షేక్ సుల్తానా, వీర్లపాలెంలో కొడావత్ లలిత లు ప్రకటించుకొని బరిలో నిలవడంతో అధికారులు వారికి గుర్తులు కేటాయించారు. దీనితో కాంగ్రెస్లో ప్రచారంలో ఉన్నట్లుగానే ఏకాభిప్రాయం కుదరడం లేదని, ఆధిపత్య పూర్ కొనసాగుతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానం దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే స్థానిక బరిలో కాంగ్రెస్ పార్టీకి పరభవం తప్పదనే ప్రచారం జోరుగా సాగుతుంది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

## అంబేద్కర్ అందరివాడు

## కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంపాటి శ్రీను ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద





రాజ్యాంగాన్ని భారత పౌరులకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగానే బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం నేడు అమలు చేస్తుందని, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కాంపాటి శ్రీను, కందుల కోటేశ్వరరావు, చింతాబాబు మాదిగ, గంధం యాదగిరి, పంది తిరపయ్య, బషీర్,పిడతల శ్రీను, గంధం పాండు, గుండపంగు రమేష్, పుల్లయ్య, శేషు, పాలూరి సత్యనారాయణ, చౌడం హనుమంతరావు, బాజాన్, జనార్దన్, అశోక్, లక్ష్మీనారాయణ, అలీ భాయ్, రహీం, ముస్తఫా పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బీదర పోయిన యాకమ్మ వెంకటేష్

**ఆలేరు డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

స్థానిక ఎన్నికలలో సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెదర బోయిన యాకమ్మ వెంకటేష్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామం అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది అన్నారు. ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు జంగ స్వామి, పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్

- సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలి
- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష




**రామన్నపేట, డిసెంబర్ 06 ప్రజా జ్యోతి**

ఈ నెల 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి దంతూరి సత్తయ్య తో కలిసి సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వేంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ, ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# నఖిలి విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే శాశ్వత జైలు తప్పదు

### బాల్య వివాహాలు చేయడం నేరం
### బాలలను పనిలో పెట్టుకోరాదు
### న్యాయ సేవ సహకార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వి,మాధవి లత

**భువనగిరి,రూరల్ డిసెంబర్ 6**






(ప్రజాజ్యోతి)జిల్లా,న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తిఎ,జయరాజు,సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి,మాధవిలత హుస్నాబాద్ లోని,ప్రాథమిక వ్యవసాయ సహకార,సంఘం లోని రైతులకు వారికిగల చట్ట పరమైన హక్కులను తెలియచేసి,నఖిలీ విత్తనా లతో మోసపో యినవారు వినియో గదారుల చట్టాన్ని ఆశ్రయించ వచ్చని,ఏదైనా న్యాయ సహాయం కావలసి వస్తె 15100,ను కాని లేదా స్వయంగా న్యాయ సేవ సంస్థను ఆశ్రయించవచ్చని తూకములో లేదా ఇతరత్ర నష్టం,వాటిల్లినట్లయితే ఉచిత న్యాయ సలహా సంస్థ నుండి తీసుకొని చట్టపరమైన న్యాయం,పొందవచ్చని తెలిపి వ్యవసాయ సంబంధిత చట్టాలపై పాంప్లెట్స్ ను రైతులకు అందచేసారు.

తదుపరి,కస్తూరిభాగాంధీ బాలికల పాఠశాలలోని బాలికలకు బాలల హక్కులు బాల్య వివాహాల నిషేధం విద్యా,హక్కు చట్టం,బాల కార్మిక నిర్మూలన,న్యాయ సహాయం, జాతీయ న్యాయ సేవ సంస్థ బాలలకు రూపొందించిన పథకం అంశాలపై,వివరించి,బాలికలు అడిగిన చట్టపరమైన సందేహా లపై నివృత్తి చేసారు. కార్యక్రమంలో సహజ ఫౌండేషన్ టీమ్ సభ్యులు వి. శైలజ,విజయలత విద్యార్థినులకు చదువు, విలువలు,మానసిక వత్తిడిని ఏవిధంగా జయించాలి అనే అంశాలపై మానసిక శిక్షణను మరియు వారి మంచి ప్రవర్తన ప్రేరణపై బోధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు మరియు భువనగిరిలోని బాలసధన్,గ్రేస్ చిల్డ్రన్ హోం లను సందర్శించి తగిన సూచనలు చేసారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**రామన్నపేట డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. వేముల వీరేశం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంజి భార్గవి భాస్కర్ గెలుపులో భాగం అవుతామని పార్టీలో చేరి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బుడ్డ సాయిలు,పెద్ద రాములు, యాదయ్య,అంజయ్య, నర్సింహా, రాములు, క్రిష?, శ్రీను, పాండు, రమేష్,స్వామి, రాజు, వెంకటేష్, స్వామి మరియు బోలుగుల మహేష్,



బోలుగుల పవన్ లు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ వెల్లంకి అధ్యర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పున్న రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుకే మన ఓటు

## వెల్లంకి బిజెపి పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇడెం రాధా శ్రీనివాస్

రామన్నపేట డిసెంబర్ 6 ప్రజా జ్యోతి

ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి అని వెల్లంకి గ్రామ బిజెపి పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇడెం రాధా శ్రీనివాస్ కోరారు.గ్రామాన్ని మాజీ సర్పంచ్ వెల్లంకి అభివృద్ధి ప్రదాత ఎడ్ల మహేందర్ రెడ్డి గారి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తానని అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి తనదైన శైలిలో అందరినీ కలుపుకొని పోయి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. మీరందరూ నన్ను ఆదరించి వెల్లంకి సర్పంచ్ గా అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..



# ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత వర్ధంతి

హాలియా,డిసెంబర్6(ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా హాలియా పట్టణంలో శనివారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ అట్టడుగు,బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రజాస్వామ్య సూర్తిని మానవత సిద్ధాంతాన్ని అందించారని తెలిపారు.రాజ్యాంగ సూర్తితోనే అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్టపల్లి వాసులు,తక్కెళ్ళపల్లి సైదులు,నకిరేకంటి సైదులు మాదిగ, గార్లపాటి గోవర్ధన్,శివ,కోటేష్,వంశీ, చిన్న సైదులు,బిక్షమయ్య,రాము, కార్తీక్,చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# అవకాశం ఇస్తే అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు చేస్తా. బిక్కి రాణమ్మ శ్రీను



**నాగారం డిసెంబర్ 6 ప్రజా జ్యోతి.**

స్థానిక ఎన్నికల్లో అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామానికి అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు చేస్తానాని పసునూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బిక్కి రాణమ్మ శ్రీను అన్నారు. గ్రామంలో నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందజేస్తారని అన్నారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తుంగతుర్తి నాగారం రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తానని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని అన్నారు. నిరుద్యోగుల ఉపాధి కోసం ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.

## వర్ధమానుకోట లో పోలీస్ ల ఫ్లాగ్ మార్చ్.



**నాగారం డిసెంబర్ 6 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని సమస్యాత్మక వర్ధమానుకోట గ్రామం లో ఎన్నికల నియమావళి ప్రకారం సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భేగ గ్రామం లో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ప్రచారం సమయం లో పోలింగ్ సమయాలలో ఎటువంటి అల్లర్లకు పాల్పడిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణకు అడ్డంకు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలింగ్ సమయంలో కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాగారం ఎస్సై చిరంజీవి అర్వపల్లి ఎస్ఐ సైదులు తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్ రెడ్డి కానిస్టేబుల్ లో కానిస్టేబుల్స్ హెూంగార్డులు తదితరులు ఉన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

ఆలేరు డిసెంబర్ 6 ప్రజా జ్యోతి

ఆలేరు మండలంలోని గ్రామపంచాయతీలలో ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 11న జరగనున్న తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భేగా ఎలక్షన్ డ్యూటీ ఉన్నట్లయితే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీఓ సత్యఅంజనేయ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ డ్యూటీకి నియమితులైన ఉద్యోగులు ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు వేయవచ్చని చెప్పారు. ఇందుకోసం ఆలేరు మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటు వేయడానికి వచ్చే ఉద్యోగులు తమ ఓటర్ కార్డు మరియు ఎలక్షన్ ఆర్డర్ కాపీ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

# స్థానికం బరిలో వున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి

### – బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 06,( ప్రజాజ్యోతి ):**

రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ డిసెంబర్ 15, 16 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. చలో ఢిల్లీకి సంబంధించి నటువంటి గోడ పత్రిక లను స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరిం చారు. అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యా న్నీ చాటి చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భేలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపో వడం బీసీలను వంచనకు గురిచేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీ కలిసిన సందర్భేలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలన్నారు. అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లును తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి, కాంగ్రెస్ దొందు దొందేనని, వారిఅబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే



రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేష న్లను 17 శాతం కు తగ్గించి మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థు లను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన కోరారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి తెలంగాణ నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్నివిజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత జ్వాలా వెంకటేశ్వర్లు, దోనేటి అశోక్ ఎస్పీ నాయకుడు తాళ్లపల్లి విజయ్, చిత్రం ఉమా, విజయలక్ష్మి, మమత, జ్యోతి, శ్రీలత, ఉష, శ్రీనివాస్, శివ, సందీప్ నాగయ్య, రాంబాబు ప్రభంజన్ సునీల్ వెంకటేశ్వర్లు క్రాంతి లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ చేంజర్.. పార్టీ చేంజ్ అయ్యారు



## బిఆర్ఎస్ సీనియర్ నేత డి వి కాంగ్రెస్ లో చేరిక

**దామరచర్ల, డిసెంబర్ 05,( ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రమైన దామరచర్ల రాజకీయ ముఖచిత్రంలో దారగాని వెంకటేశ్వర్లు గౌడ్(డి వి) కు ప్రత్యేక గుర్తింపు వుంది. కమ్యూనిస్టు నాయకుడిగా, బిసి నేత గా వున్న డి వి ఉపసర్పంచ్ గా, ఎంపిటిసి గా దామరచర్ల కు సేవలందించాడు. ఆ తర్వాత ఎన్ టి ఆర్ పిలుపుతో టిడిపి లో చేరి పార్టీ బలోపేతానికి అవిశ్రాంతంగా క ృషి చేశారు. అటుపైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బి ఆర్ ఎస్ పార్టీలో చేరి పార్టీని బలోపేతం చేయడంతో పాటు, నాయకుల గెలుపు లో కీలకపాత్రపోషించారు. ఫలుదఫాలుగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచినప్పటికీ పార్టీ అధిష్టానం నిర?యానికి తలవొగ్గి ఉపసంహరిం చుకున్నారు. ఆయా సందరాేలలో తనకు అవకాశం కల్పిస్తామంటూ పార్టీ అధిష్టానం మాటిచ్చిందని దాని ప్రకారం ఈసారి స్థానిక బరిలో నిలిచి దామరచర్ల సర్పంచ్ అభ్యర్థిగా తన భార్య క ృష?వేణి చేత నామినేషన్ వేయించారు. కానీ బిఆర్ఎస్ అధిష్టానం ఈసారి హ్యాండ్ ఇవ్వటం తో కార్యకర్తల అభీష్టం, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రాధాన్యత మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే



బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో తన కుమారుడి తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు డి వి తెలిపారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పిన ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో దామరచర్ల స్థానిక పోరు మరింత రసవత్తరంగా ఆసక్తికరంగా మారింది. బీసీలలో మంచిపట్టున్న డివి పార్టీ మారడం బి ఆర్ ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగులుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**ఆలేరు డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భేగా మహనీయుల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి పౌరునికి 18 సంవత్సరాలు యువకులకు యువతి ఓటు హక్కు ప్రసాదించిన మహనీయ గొప్ప నాయకుడని కొనియాడారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకమని మహనీయుని ఆశయ సాధన కోసం నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ఓటు ఆ నిజాయితీగా ఓటు హక్కుల వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు, సంపత్ కుమార్, శ్రీనివాస్ ,విజేందర్రెడ్డి, సంతోష్ గౌడ్, వెంకటేష్ ,అంజయ్య ,నర్సింలు ,ఐలయ్య, లక్ష్మీప్రసాద్ రెడ్డి, మల్లేశం ,బాలరాజు, రాజు, బాల మల్లేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య

**ఆలేరు డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో వందమంది పార్టీకి రాజీనామా చేసి శనివారం వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారు ఉప్పలి రాజు, పొరుపల్లి క ృషా?రి, ఉప్పలి ఉపేందర్, రవీందర్, ఈశ్వరయ్య, పొరు, రాజాలు, మల్లేష్ ,సిద్ధులు ,నాగరాజు ,మహేందర్ ,కిష్టయ్య ,మహేందర్, సాగర్ ,ఉదయ్, లను పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షులు మేకల ఉపేందర్, శివకుమార్ ,సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి

### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యమ్మ



**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు క ృషి చేస్తామని సంస్థాన్ నారాయణపురం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఇంతటి భాగ్యం అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ 70 వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలన నేడు అన్ని వర్గాల ప్రజలకు పోటీ చేసే అవకాశాలు వస్తున్నాయని తెలిపారు. అందుకే ఆయన ఆశయాలను సాధి ంచడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**నాంపల్లి,డిసెంబర్,06(ప్రజా జ్యోతి)**



:గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణ, సామగ్రి, ఓటింగ్ విధానం, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నాంపల్లి ఎంపీడీవో రామక ృష? శర్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్త వహించాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం అన్నారు. ఎన్నికల శిక్షణ అధికారులు బాలాజీ, శ్రీధర్ రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికలపై ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే మల్లికార్జున రావు, శిక్షణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండలం లో నామినేషన్ల వెల్లువ

### 26 సర్పంచ్ స్థానాలకు 101, 236 వార్డు స్థానాలకు 627 నామినేషన్లు దాఖలు

**చౌటుప్పల్ డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి ) :**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామపంచాయతీలకు, 236 వార్డు స్థానాలకు మూడో విడత ఈనెల 17వ తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లుగా జిల్లా ఎన్నికల సహాయ అధికారి, చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 26 గ్రామపంచాయతీలు ఉండగా వాటికి సంబంధించిన నామినేషన్లను దాఖలు చేయడం కోసం 7 సెక్టార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల 3, 4, 5 తేదీలలో మొత్తం సర్పంచ్ స్థానాలకు



101 మంది తమ తమ నామినేషన్లను దాఖలు చేయగా 236 వార్డు మెంబర్స్ స్థానాలకు 627 మంది తమ తమ నామినేషన్లను దాఖలు చేశారని ఎంపీడీవో తెలిపారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో మిగిలిన అభ్యర్థులకు గుర్తులను కేటాయించడం జరుగుతుందని ఎంపీడీవో సందీప్ కుమార్ తెలిపారు.

# కోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి...జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద



**కోదాడ టౌన్,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

కోదాడ కోర్టు నిర్మాణ పనులు పరిశీలించిన,వేగవంతం గా నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా జడ్జి పి. లక్ష్మి శారద గారు అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. శనివారం నాడు కోదాడ కోర్టు పరిశీలనకు వచ్చిన ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద,మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.రాధాక ృష? చౌహాన్ లు కోర్టు హాల్స్,సెక్షన్స్, నూతన కోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కోదాడ కోర్టులో కనీస సౌకర్యాలు లేకుండా న్యాయమూర్తులు, న్యాయవాదులు కక్షిదారుల కోసం పనిచేస్తున్నారని,ఇరుకైన గదుల్లో కోర్టుల నిర్వహణ చాలా ఇబ్బందులతో కూడుకుని వున్నారు.అందుకోసం నూతన భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి, తక్కువ సమయంలో బిల్డింగ్ ను అందుబాటులో కి తీసుకురావాలన్నారు,అప్పటివరకు చిన్నచిన్న రిపేర్లు చేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.బిల్డింగ్ నిర్మాణం కోసం జిల్లా కోర్టు వైపు నుంచి ఒక బిల్డింగ్ కమిటీ వేసి పనుల పర్యవేక్షణ చూస్తామన్నారు.పి.పి.లకు ఒక రూమ్,కక్షిదారులు నిలబడేందుకు నీడ కోసం ఒక షెడ్ కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. కోదాడ కు జిల్లా అదనపు న్యాయస్థానం ఇవ్వాలని,మోతె మండలంను కోదాడ జురిడిక్షన్ లో కలపాలని,4 కోర్టులకు సరిపడా స్టాఫ్ ను కేటాయించాలని బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి ఎం.రాధాక ృష? చౌహాన్, సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్,జూనియర్ సివిల్ జడ్జి లు కె.భవ్య, ఎండి ఉమర్,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామక ృష?, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు,హుస్సేన్, నవీన్,చలం,ధనలక్ష్మి, రమేష్, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి,మేకల వెంకటరావు, దేవబత్తిని నాగార్జున రావు,పాలేటి నాగేశ్వరరావు, గట్ల నర్సింహారావు, కొండల్ రెడ్డి,ఈదుల క ృష?య్య, సాధు శరత్ బాబు,వి రంగారావు, నాళం రాజయ్య, ఏ జి పి సంపేట సుధాకర్,రహీం, రామిరెడ్డి, ఏ.పి.పి.లు గౌస్ పాషా,కారింగుల కళ్యాణి, ఆర్ అండ్ బి అధికారులు పవన్,సత్యనారాయణ, కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావు,రాజు, పాషా,సంతోష్,రవీందర్ కోర్టు సూపరిండెండ్స్ సంజయ్, సిహెచ్.సౌమ్య,కె.రజని, సోహెల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**చౌటుప్పల్, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి ) :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం చౌటుప్పల్ పట్టణంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, నల్ల నరసింహ, రావుల స్వామి, మాదాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు బోదుల లింగస్వామి, నరసింహ ల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువజన నాయకులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**కోదాడ టౌన్,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

కోదాడ మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పిడతల శ్రీను మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎనలేని క ృషి చేశారని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు పేదలకు అందజేస్తున్నాయన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు క ృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు పిడతల శంకర్రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లచ్చిమల్ల రామ్మోహన్ రావు, సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి చింతల రమేష్, జిల్లా నాయకులు పాలడుగు నాగరాజు, మాల మహానాడు



జిల్లా కార్యదర్శి కామల్ల ప్రవీణ్ కుమార్, అడ్వకేట్ పీడతల హనుమంతరావు,పిడతల శ్రీనుబాబు, దారా ఆనంద్, లచ్చిమల్ల క ృష?, కిరణ్, ఉపేందర్, రాజేష్, అంజి, వేణు, నాగార్జున, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపూర్ మండలంలో సర్పంచ్ 164, వార్డు 712 అభ్యర్థులు నామినేషన్లు

**మూడు గిరిజన తండాలలో ఒక్కొక్కటి మాత్రమే నామినేషన్లు దాఖలు**

**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా 31 గ్రామపంచాయతీలకు గాను 164 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. 260 మంది వార్డు సభ్యులకు గాను 713 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మూడు గ్రామపంచాయతీలకు ఒక్కొక్కటి చొప్పున మాత్రమే నామినేషన్లు వేశారు. ఈ గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి ఆ గ్రామాలలో ఒక్కరి చొప్పున మాత్రమే నామినేషన్లను అందజేశారు. కడపగండి తండా, వాచ్య తండా, పల్లగట్టు తండాలలో ఒకటి చొప్పున మాత్రమే నామినేషన్లు వేశారు. వార్డు సభ్యులకు ఒక్కొక్కరు చొప్పున మాత్రమే నామినేషన్ వేశారు. ఆ మూడు గ్రామపంచాయతీల అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. స్క్రూటీనీలో ఒక అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ జరగగా 712 మంది నామినేషన్లు మిగిలాయి. సర్పంచ్ అభ్యర్థులలో ఎవరు తిరస్కరణకు గురి కాలేదని ఎంపీడీవో ప్రమోద్ కుమార్ తెలిపారు. మండలంలో అత్యధికంగా వావిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ పదవికి 15 నామినేషన్లు వేశారు. జనగాం, కొత్తగూడెం, గుడిమల్కాపురం గ్రామాలలో 10 చొప్పున సర్పంచులకు నామినేషన్లు వేశారు. అత్యధికంగా సంస్థాన్ నారాయణపురం, సర్వేల్ గ్రామాలలో 47 చొప్పున వార్డు మెంబర్లకు నామినేషన్లు వేశారు. పుట్టపాకలో 41, జనగాం లో 37 చొప్పున వార్డు సభ్యులకు నామినేషన్లు వేశారు. మిగతా గ్రామాలలో తక్కువ సంఖ్యలో నామినేషన్లు వేశారు.

# గ్రామ అభివృద్ధి,మౌలిక వసతుల రూపకల్పన కు కృషి చేస్తా..

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ క ృషా? నాయక్**

**నూతనకల్.. డిసెంబర్ 06. ప్రజా జ్యోతి:**

ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామ అభివ ృద్ధి, మౌలిక వసతుల రూపకల్పనకు అహర్నిశలు క ృషి చేస్తానని మండల పరిధిలోని బక్క హేమ్లా తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ క ృష? నాయక్ అన్నారు.శనివారం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గ్రామ నాయకులు తనను ఆశీర్వదించి సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై



ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని,గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన ద ృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార మార్గాన్ని ఎంచుకొని కార్యసాధనకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివ ృద్ధి కొరకై వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఉన్న మన గ్రామాన్ని నియోజక వర్గంలోనే ముందంజలో ఉండే విధంగా గ్రామపంచాయతీని తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పార్టీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సాక్షిగా కార్ల రాజేష్ మృతికి న్యాయం జరగాలి



**కోదాడ టౌన్, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి ):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఎం.ఎస్.పి సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ, ఎం ఎస్ పిజాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు డా. సోమశేఖర్ మాదిగ,ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందఠరేగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు, అదేవిధంగా కర్ల రాజేష్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాజ్యాంగం, రాజ్యాంగంలోని చట్టాలు అమలు జరుగుతుంటే కోదాడలో మాత్రం రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందని ప్రాణాలను, చట్టాలను కాపాడాల్సిన పోలీసులు కర్ల రాజేష్ అనే మాదిగ దళిత యువకుడిని ఇల్లిగల్ కస్టడీలోకి తీసుకొని చిత్రహింసలకు గురిచేసి తన ప్రాణాలు పోవుటకు కారణమయ్యారని అన్నారు.కర్ల రాజేష్ మ ృతి చెంది 20 రోజులవుతున్న మ ృతికి కారణమైన చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సిఐ పై ఇప్పటివరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు పోలీస్ అధికారులు తీసుకోలేదని అన్నారు.వరంగల్ లో ఇటీవల దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించిన ఎస్సై పై వరంగల్ పోలీసు కమిషనర్ తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ఎస్ఐని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కానీ ఇక్కడ ఒక నిండు ప్రాణం తీసిన కూడా ఎస్.ఐ మరియు సి.ఐ పై కనీస చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని అన్నారు. తక్షణమే సూర్యాపేట జిల్లా ఎస్పీ చిలుకూరు ఎస్ఐ మరియు కోదాడ రూరల్ సీఐ ని సస్పెండ్ చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రాజేష్ కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 22న కర్ల రాజేష్ సంతాప సభను కోదాడలో నిర్వహించుతున్నామని .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళామండలి జాతీయ అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ, సూర్యాపేట జిల్లా ఇంచార్జీ బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కొమ్ము శేఖర్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్య రాజు, ఎంఎస్పి జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు వేల్పుల శ్రావణ్, అన్నపాక హనుమంతు, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఊరికి తిరిగిచ్చేయాల్సిన సమయం వచ్చింది

### సర్పంచి అభ్యర్థిగా నన్ను గెలిపించండి సేవ చేస్తా

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రేగటి వెంకటేష్



**తుంగతుర్తి, డిసెంబర్ 6,(ప్రజా జ్యోతి):** ఊరు నాకు చాలా ఇచ్చింది.. తిరిగి ఇచ్చేయాల్సిన టైం వచ్చేసింది అంటున్నాడు ఓ సర్పంచ్ అభ్యర్థి. వివరాల్లోకి వెళ్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని బండ రామారం గ్రామం నుండి యువకుడు విద్యావంతుడు అయినా రేగటి వెంకటేష్ స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్, జిల్లా నాయకులు రేగటి వెంకటేష్ ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగాడు. ఈ సందరరేగా వెంకటేష్ మాట్లాడుతూ... సొంత ఊరును అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా జిల్లా నాయకులు రేగటి వెంకటేశ్ సహకారంతో సొంత నిధులతో గ్రామ అభివ ృద్ధికి ఎంతో అంతా తోడ్పాటు అందించడమే కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందున్నట్లు తెలిపారు. అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు చెప్పారు. నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామానికి మేలు చేసేందుకు సర్పంచ్ బరిలో నిలిచినట్లు తెలిపారు. ఎన్నికల్లో గెలిచి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేయడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. నేను పుట్టి పెరిగిన ఊరికి ఏదైనా చేయాలని ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుల సహాయ సహకారాలతో గ్రామస్తుల సలహా సూచనలతో ముందుకు సాగుతానన్నారు. పేద విద్యార్థుల ను ప్రోత్సహించడానికి వారికి అవసరమైన అవకాశాలను అందించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అందుకు బండరామారం గ్రామ ప్రజలు అందరూ తనను ఆదరించి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.

# పోచంపల్లిలో శివారెడ్డిగూడెం సర్పంచ్ ఏకగ్రీవం

**- 20 గ్రామపంచాయతీల సర్పంచ్లకు 51అభ్యర్థులు పోటీ**

**- 192 వార్డ్స్ సభ్యులకుగాను 15 ఏకగ్రీవం**

**- 177 వార్డ్స్ గాను 381అభ్యర్థులు పోటీ**

**- ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయింపు**



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):** మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఉత్సాహభరితంగా సాగుతోంది. మొత్తం 21 గ్రామపంచాయతీలలో నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం పోటీ పరిస్థితులు స్పష్టమయ్యాయి. ఈ నేపథ్యంలో శివారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొక్క మల్లారెడ్డి ఏకగ్రీవ సర్పంచ్గా ఎన్నిక కావడంతో గ్రామంలో ఆనందం వ్యక్తమవుతోంది.

**సర్పంచ్ స్థానాలకు భారీ పోటీ**

మండలంలోని మిగతా 20 గ్రామపంచాయతీల సర్పంచ్ పదవుల కోసం మొత్తం 51 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రతీ గ్రామంలో అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకుంటూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

**వార్డ్ మెంబర్ స్థానాల్లో పోటీ స్థితి**

గ్రామాల్లోని వార్డుల పరిధిలో కూడా పరిస్థితి సందడి రేపుతోంది. మొత్తం 192 వార్డుల్లో 15 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 177 వార్డుల్లో 381 మంది అభ్యర్థులు పోటీకి దిగారు. ఒక్కో వార్డులో స్థానిక సమస్యలు, అభివ ృద్ధి హామీలు, పార్టీ ప్రభావం, వ్యక్తిగత పాప్యులారిటీ వంటి అంశాలు ప్రతిష్టాత్మక పోటీకి దారితీస్తున్నాయి.

**ఎన్నికల అధికారులు గుర్తుల కేటాయింపు పూర్తి**

పోటీలో నిలిచిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియను ఎన్నికల అధికారులు పూర్తి చేశారు. గుర్తులు అందుకున్న అభ్యర్థులు ఓటర్లను సంప్రదించేందుకు తమ ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తున్నారు. డిసెంబర్ 14న పోలింగ్ %--% అదే రోజు కౌంటింగ్ ఎన్నికల అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం డిసెంబర్ 14న ఉదయం పోలింగ్, మద్యాహ్నం పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు కౌంటింగ్ నిర్వహిస్తారు. రాత్రికల్లా అన్ని స్థానాల విజేతలను ప్రకటిస్తారు. మండలవ్యాప్తంగా ప్రస్తుతానికి ఎన్నికల హడావుడి గట్టిగా నెలకొంది. గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారం, పార్టీ నేతల సందర్శనలు, సమావేశాలు, సమావేశాల ఏర్పాట్లు ఉత్సాహపూరితంగా కొనసాగుతున్నాయి.

# ట్రాక్టర్ బోల్తా... ముగ్గురు మహిళలకు గాయాలు

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**

చింతలపాలెం డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి) : ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురికి మహిళలకు గాయాలైన ఘటన చింతలపాలెం మండలం పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు సమాచారం ప్రకారం, చింతలపాలెం గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో పత్తి తీయడానికి గ్రామంలోని 15 మంది ముస్లిం మహిళలు వెళ్లారు. పత్తిని సేకరించిన అనంతరం బస్తాలను ట్రాక్టర్కు లోడ్ చేసి, మహిళలంతా అదే ట్రాక్టర్లో గ్రామానికి తిరిగి బయలుదేరారు. ఈ క్రమంలో పిఆర్ ఫ్యాక్టరీ సమీపంలో నియంత్రణ తప్పిన ట్రాక్టర్ బోల్తా పడింది. అయితే ట్రాక్టర్ బోల్తా పడిన సమయంలో పక్కనే విద్యుత్ స్తంభం ఉన్న దానికి తగల పోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ ప్రమాదంలో మహిళలు గాయపడగా గ్రామస్తులు వెంటనే స్పందించి హుజూర్నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. వీరిలో ముగ్గురిని తదుపరి చికిత్స కొరకు సూర్యాపేట ప్రభుత్వాసుపత్రికి తరలించనున్నారు.

# హెూంగార్డ్ దినోత్సవం రోజే విషాదం

**గుండె పోటుతో హెూంగార్డ్ నాగేందర్ మ ృతి**

మిర్యాలగూడ,డిసెంబర్ 06,( ప్రజాజ్యోతి ): హెూంగార్డుల దినోత్సవం రోజే మిర్యాలగూడలో విషాదం చోటుచేసుకుంది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెూం గార్డ్ గా విధులు నిర్వర్తిస్తున్న కారంపూడి నాగేందర్(46) శనివారం తెల్లవారుజామున గుండె పోటుతో మరణించాడు. మ ృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. హెూంగార్డ్ ఆవిర్బవ దినోత్సవం నాడే విధుల్లో ఉన్న నాగేందర్ గుండె పోటుకు గురై మరణిం చటంపట్ల తోటి హెూమ్ గార్డ్స్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు. పోలీసు సంక్షేమ సంఘం తరఫున హెడ్ కానిస్టేబుల్ రాంబాబు హాజరై నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులకు మిర్యాలగూడ హెూంగార్డుల డివిజన్ అధ్యక్షుడు కోడిరెక్క కిరణ్ కుమార్,వనంవెంకటేశ్వర్లు, సాయిరెడ్డి, కొండల్, మధు తదితరులు సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియ లకు కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు.



# రాజాపేట లో వెంకటేశ్వరా స్వామి దేవాలయ పునర్నిర్మాణ దాతలకు ఘన సత్కారం

రాజాపేట, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి) రాజాపేట లోని 400



సంవత్సరాల చరిత్ర గల శ్రీ వెంకటేశ్వర స్వామి మఠం దేవాలయం పునర్నిర్మాణ దాతలకు శనివారం ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ స్వామి దాస్ వైష?వ్, రామేశ్వర్ దాస్ వైష?వ్ లు ఘనంగా సత్కరించారు. అర్చకులు చలివేదుల వెంకట రామక ృష? ప్రసాద్ శర్మ, ఆలయ వంశపారంపర్య అర్చన స్వాములు సత్యనారాయణ దాస్ మహంతులో వేద ఆశీర్వచనం చేసి దాతలకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయినందుకు క ృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు శ్రీ స్వామివారిని దర్శించుకున్న సందరరేగా దాతలకు గోత్రనామార్చనలు గావించారు. ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తూ శ్రీ స్వామివారి నామస్మరణ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

**మ ృతి ని కుటుంబా నికి ఐదువేల ఆర్థిక సాయం.**



రాజాపేట, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి) రాజాపేట మండల కేంద్రంలో పూస సురేష్ మ ృతిచెందగా శనివారం జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 5000 రూపాయల (174 వ,) ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి రాజు, దాచేపల్లి శ్రీను, గౌటె రాజు, చిగుళ్ల బీరయ్య, చలమల్లపల్లి లక్ష్మణ్, గౌటే లక్ష్మణ్, కోయ మధు, రాజు, నర్సింలు కుటుంబ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

**ఇరువర్గాల మధ్య ఘర్షణ.. బైకులు ధ్వంసం**

చింతలపాలెం డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి) : ఇరువర్గాల మధ్య వాగ్వాదం చిలికి చిలికి గాలివానగా మారి గ్రామంలో ఉద్రికత లు నెలకొన్న సంఘటన చింతలపాలెం మండలం క ృషా?పురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఎన్నికల నేపథ్యంలో చివరి రోజు నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ లో ఇరువర్గాలు నామినేషన్ లు వేశారు. వీరిలో ఒక వర్గానికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుంది. నామినేషన్ల అనంతరం ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని అది కాస్త ముదిరి ఘర్షణ గా మారింది.. దీంతో ఒక వర్గం మరొక వర్గానికి చెందిన ఎస్సీ నాయకులు ఇళ్లపై దాడి చేసి ఇంటి సామాగ్రి,ఇంటి ముందు ఉన్న బైకులు ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు, గ్రామంలో ఉద్రికత పరిస్థితులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. సాయంత్రం కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం ఆధ్వర్యంలో ప్రజా భరోసా కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

చింతలపాలెం డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా నాయకులు, స్థానిక ప్రజలు పూలమాలలు అర్పించి నివాళులు సమర్పించారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ సమాన హక్కులు, సామాజిక న్యాయం, విద్యా ప్రగతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం సమాజానికి దిశానిర్దేశం చేయాలన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాల అభివ ృద్ధికి ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగతామన్నారు. గ్రామ అభివ ృద్ధి కోసం, ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు లభించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల స ృజన, సిపిఐ నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోర్తల సీతారెడ్డి, దేవాలయ చైర్మన్ అంబటి రామక ృషా?రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ రావి గులుపుకు రాజాపేట లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం

**రాజాపేట, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి)**



రాజపేట మండలంలో శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని చల్లూరు, రాజాపేట, నర్సాపురం, బొందుగుల, నమిల, కాల్వపల్లి, రఘునాథపురం గ్రామాలలో రోడ్ షో ఎన్నికల ప్రచారం సందరరేగా ప్రజలనిద్దేశించి మాట్లాడారు. రాజపేటలోని సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని అభ్యర్థి చింతల రవీందర్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అని కోరగా త్వరలోనే పూర్తి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయా గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి గ్రామ అభివ ృద్ధికి తోడ్పడాలని ఓటర్లను ప్రభుత్వ విప్ కోరారు.

# అంబేద్కర్ చూపిన సమానత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శం: కొండ హారిక

**చౌటుప్పల్, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి):**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శమని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన దేవలమ్మ నాగారం సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక-విజయ్ కుమార్ అన్నారు. శనివారం దేవలమ్మ నాగారంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందరరేగా పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొండ హారిక మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన సమానత్వం ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శమని సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరు క ృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ గ్రామ అభివృద్ధి చూపిస్తా

**మునుగోడు సర్పంచ్ అభ్యర్థి జిట్ట గౌని మనోహర యాదయ్య**



**మునుగోడు, డిసెంబర్,06, (ప్రజా జ్యోతి)**

ప్రచార భాగంలో మాట్లాడుతూ ప్రజా సేవకే మీ ముందుకు మీ బిడ్డగా మీతో ఉండాలి అని మీకు సేవ చేయాలి అన్నిటికన్నా తల్లి లాంటి మన ఊరు మన బాధ్యతగా నేను మీ అందరి వాడిగా మీ ముందుకు వస్తున్నా నాకు ఒక్క ఛాన్స్ ఇచ్చి నా బాధ్యతగా మన ప్రాంతాన్ని డెవలప్మెంట్ చేయడానికి నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి మార్పు మొదలు కావాలంటే. ప్రజలు మీరు సరైన నిర?యం తీసుకొని బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుచున్నాను.

# మహనీయుని సేవలు మరువలేనివి

## ఘనంగా అంబేద్కర్ 69 వర్ధంతి

## నివాళులు పూలమాలవేసి

## నివాళులర్పించిన

## డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత

**నల్గొండ టౌన్ ,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

అంబేద్కర్ 69 వర్ధంతి సందరరేగా నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ దగ్గర ఉన్న అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మరియు నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడసామి ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..సమాజంలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందంటే వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే వారు తగిన రక్షణ గౌరవం పొందుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో అణగారిన వర్గాల్లో సాంఘిక రాజకీయ విద్యా చైతన్యాలను రగిలించిన సూార్తి ప్రదాత సమసమాజ స్వాప్నికుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. కేంద్రంలో బీజేపీ బి సి ఎస్సి ఎస్టీ మైనారిటీల హక్కులను కాలరాస్తుందని అందుకే ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత రాజ్యాంగం రక్షించబడాలంటే దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ గారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.





# రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి

చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) రూపురేఖలను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఓయూను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది. ఈ బృహత్ ప్రణాళిక అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో ప్రపంచస్థాయి పరిశోధనా కేంద్రాలు, మెగా హాస్టళ్లు, హైటెక్ అకడమిక్ బ్లాకులు నిర్మించనున్నారు. వీటితో పాటు సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా సదుపాయాలు, హెల్త్ కేర్ సెంటర్, కన్వెన్షన్ హాల్ వంటి ఆధునిక హంగులను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు.

# నిడమనూరులో 29 పంచాయతీలకు 83మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ

**-మండలంలో 256వార్డులకు 36 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.**

**-మిగితా వార్డులో 503మంది పోటీలో నిలిచారు**

**-రాజన్నగూడెం క్లస్టర్ పరిధిలో మాత్రమే 17వార్డులు ఏకగ్రీవం**

నిడమానూరు,డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): రెండో విడతలో ఎన్నికల భాగంగా నిడమానూరు మండలంలో 29సర్పంచ్ స్థానాలకు 254మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 162మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసి 79మంది విత్ డ్రా అయ్యారు. సర్పంచ్ అభ్యర్థులుగా 83 మంది పోటీలో నిలిచారు.అదేవిధంగా 256 వార్డు స్థానాలకు గాను 36ఏకగ్రీవం రెండు వార్డులకు నో నామినేషన్ దాఖలు అయిన తరువాత 218వార్డులకు గాను 503మంది వార్డు సభ్యులు పోటీలో నిలిచారు.-ఇది ఇలా ఉంటే మండలంలోని9 క్లస్టర్ గాను గ్రామాల్లో వార్డులు రాజన్నగూడెం క్లస్టర్ లో మూడు గ్రామాల్లోని కొన్ని వార్డులకు ఒక్కోక్క నామినేషన్ దాఖలు చేశారు.నవంబర్ 30నుంచిడిసెంబర్ 02వరకునామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది..అదేవిధంగా స్క్రూటినీ లో నామినేషన్లు తిరస్కరణ గురికాకపోవడంతో..ఆయా గ్రామాల్లో వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన ఒక్కోక్క అభ్యర్థులు ఏకగ్రీవం ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు .విత్ డ్రాలు సమయం ముగిసిన తరువాత వారిని ఆయా గ్రామాల్లో వార్డు స్థానాలకు ఆ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపిడిఓ హిమబిందు పేర్కొన్నారు. అదేవిధంగా డిసెంబర్ 6న విత్ డ్రాలు సమయం ముగిసిన తరువాత వారిని ఆయా గ్రామాల్లో వార్డు స్థానాలకు ఆ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపిడిఓ హిమబిందు పేర్కొన్నారు.అదేవిధంగా మండలంలోని రాజన్నగూడెం క్లస్టర్ లోని మార్లగడ్డక్యాంపు గ్రామంలో 1 వార్డు ,2వార్డు,3వార్డు ,4వార్డు ,5వార్డు ,6వార్డు ,7వార్డు ,8వార్డులల్లో ఒక్కోక్క నామినేషన్ దాఖలు చేయడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.అదేవిధంగా పార్వతీపురంలో ఆరు వార్డులో 2వార్డు ,3వార్డు ,4వార్డు,6వార్డు ,7వార్డు , 8వార్డులల్లో మాత్రమే ఒక్కోక్క నామినేషన్ దాఖలు చేయడంతో వీరు ఏకగ్రీవంగా ఏకగ్రీవమైయ్యాయి.దీంతో పాటు వడ్డెరిగూడెం గ్రామంలో



3వార్డులు ఏకగ్రీవం కానున్నాయి.వాటిలో 2 వార్డు ,3వార్డు,4వార్డులు మాత్రమే ఒక్కోక్క నామినేషన్ దాఖలు చేయడంతో వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. అదేవిధంగా తుమ్మడం క్లస్టర్ లో ఇండ్లకోటయ్యగూడెంలో 5వార్డులు,ముప్పారం క్లస్టర్ లో వేంపాడులో రెండు వార్డులు,గుంటికగూడెంలో ఒక్కవార్డులు , ఊట్కూరు క్లస్టర్ పరిధిలో ఎర్రగూడెం ఒక వార్డు, ఎర్రబెల్లి క్లస్టర్ పరిధిలోని బంటువారిగూడెంలో ఒక వార్డు ఏకగ్రీవం ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.



# కృష్ణమ్మ ఒడిలో విహార యాత్ర జోరు

**సాగర్ టు శ్రీశైలం రెండవసారి బయలుదేరిన లాంచీ**

**నల్లమల అందాలు తిలకిస్తూ పర్యాటకుల కేరింతలు**

**నీటి అలలపై మల్లికార్జునుడి చెంతకు లాంచీ ప్రయాణ**

**నాగార్జునసాగర్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

ప్రక ృతి ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం లాంచీ ప్రయాణం శనివారం రెండవసారి పాల్గొని లాంచీ శ్రీశైలానికి బయలుదేరింది,లాంచీ యూనిట్ మేనేజర్ తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ నుంచి 80 మంది



పర్యాటకులతో శ్రీశైలానికి రెండవసారి లాంచి యాత్ర క ృషా? నదిపై అదుతే అందాల ఎత్తయిన కొండల మధ్యలో నుంచి ఈ ప్రయాణం కొనసాగిందని అన్నారు,ఈ ఏడాదిలో ఈ లాంచి రెండవసారి ప్రయాణం కొనసాగిందని అన్నారు, ప్రయాణికులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.





లాహిరి లాహిరి తరహాలో కృషా? నదిలో లాంచీ ప్రయాణం

క ృషా?నది పరవళ్లు,చుట్టూ ఎత్తైన కొండలు, పచ్చని నల్లమల అటవీ అందాల నడుమ సాగే ఈ ప్రయాణం పర్యాటకులకు సరికొత్త అనుభూతిని ఇస్తోంది.సాగర్ జలాశయం నుండి శ్రీశైలం వరకు దాదాపు 5-6 గంటల పాటు సాగే ఈ జల విహారంలో ప్రయాణికులు ప్రక ృతి ఒడిలో సేదతీరుతున్నారు.రోడ్డు మార్గం కంటే చల్లని గాలిని ఆస్వాదిస్తూ,నీటి అలలపై ప్రయాణిస్తూ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్తుండటంతో భక్తులు, పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం రెండవ విడతగా లాంచీ బయలుదేరడం పర్యాటక శాఖకు ఉన్న డిమాండ్ ను తెలియజేస్తోంది. అధికారులు పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా లైఫ్ జాకెట్లు,ఇతర భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు.ప్రయాణ మధ్యలో కనిపించే ప్రకృతి రమణీయ దృశ్యాలు,నీటిపై విహరిస్తూ ఫోటోలు దిగడానికి పర్యాటకులు ఆసక్తి చూపారు.ఈ సీజన్ లో లాంచీ ప్రయాణానికి మంచి ఆదరణ లభిస్తోంది.

# ఇమేజ్..డ్యామేజ్ కావొద్దని..ఓటర్ల నాడీపై సర్పంచ్ అభ్యర్థులు గురి

**-ప్రచార పోస్టర్ల మోడళ్లను పరిశీలిస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు**

**-రెండో విడత అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు**

**-గుర్తులను జనంలోకి తీసుకెళ్లేలా కసరత్తు**

**-వాల్పోస్టర్లు. డోర్ స్టిక్కర్ల ముద్రణ..**

**-చిన్న ఆకారాల్లో తయారీకి శ్రీకారం**

నిడమనూరు, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి):గ్రామపంచాయతీ ఎన్నికల్లో గుర్తులు కీలక భూమిక పోషించనున్నాయి. పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలు కాకపోవడం.. ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులను జనంలోకి తీసుకవెల్లేలా అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ ముగిశాక గుర్తుల కేటాయింపు పూర్తయింది. సర్పంచ్ అభ్యర్థులకు 30, వార్డుమెంబర్లకు 20 గుర్తులను ఎన్నికల సంఘం ఎంపిక చేసింది. వీటిని జనానికి వివరించేలా అభ్యర్థులు వాల్ పోస్టర్లు, డోర్ స్టిక్కర్ల ద్వారా ప్రచార రంగంలోకి దిగారు. గ్రామంలో ఇమేజ్ ఉన్నా గుర్తులను ఓటర్లు తేల్చుకోలేకపోతే డ్యామేజ్ అవుతామన్న భయంతో ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

**-అక్షర క్రమంలో గుర్తులు**

రెండో విడత ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీల్లో నామినేషన్ల ఉపసంహరణ పూర్తికాగా అభ్యర్థులకు అధికారులు గుర్తులు కేటాయించారు. నామినేషన్ సమయాన అభ్యర్థులు ఇచ్చిన పత్రంలో రాసిన పేరులోని తెలుగు అక్షర క్రమం ఆధారంగా గుర్తుల కేటాయింపు పూర్తయింది.

-ప్రచారానికి సిద్ధం

గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతున్నా పార్టీలు మాత్రం తమ శ్రేణులను బరిలోకి దింపాయి. ఫలితంగా పార్టీల గుర్తులు కాక కొత్తవి ఉండడంతో ఓటర్లలోకి తీసుకెళ్లడం అభ్యర్థులకు సవాల్ గా మారింది. దీంతో అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తులతో వాల్ పోస్టర్లు, డోర్ స్టిక్కర్ల ముద్రణపై ద ృష్టి సారించారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ప్రచారాన్ని ప్రారంభించిన అభ్యర్థులుతమ ఫొటో, గుర్తుతో కూడిన స్టిక్కర్లు, వాలాపోస్టర్లను ప్రతి ఇంటి వద్ద అతికిస్తున్నారు. అలాగే, గుర్తులతో కూడిన చిన్న ఆకారాలను తయారుచేయించి ఓటర్లను కలిసి తమ గుర్తును చూపిస్తూ ఓటు వేయాలని పదేపదే చెబుతున్నారు.

**-ఐదు రోజులే గడువు**

విడత ఎన్నికల ప్రచారానికి మరో ఐదు రోజుల సమయం ఉంది. ఈ సమయాన్ని వీలైనంతగా వినియోగించుకుని ప్రజల్లోకి తమ గుర్తును బలంగా తీసుకెళ్లే మార్గాలను అభ్యర్థులు అనుసరిస్తున్నారు. కొన్నిచోట్ల గుర్తుతో కూడిన ఆకారాలను తయారు చేసి పంపిణీ ఆలోచనలో ఉన్నారు. గ్రామంలో అభ్యర్థికి మంచి గుర్తింపు, పేరు ఉన్నా ఓటర్లకు గుర్తు తెలియకపోతే పరిస్థితి ఏమిటన్న బెంగ వారిని వేధిస్తోంది. ఇదిలా ఉండగా మూడో విడత ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు కూడా గుర్తులపై ఆలోచనలో పడ్డారు. ఓటర్లలోకి గుర్తును త్వరగా ఎలా తీసుకెళ్లాలని ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టారు.

**-కేటాయించిన గుర్తులు ఇవే..**

సర్పంచ్ అభ్యర్థుల కోసం ఎన్నికల సంఘం ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్పేస్ట్, స్పానర్, చెత్తడబ్బా, నల్లబోర్డు, బెండకాయ, కొబ్బరి తోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, బ్యాట్స్మెన్, మనిషి తెరచాప పడవ, బిస్కెట్, వేణువు, చెయిన్, చెప్పులు, గాలిబుడగ, క్రికెట్ స్టంప్ గుర్తులతో జాబితా విడుదల చేసింది.

**-వార్డుసభ్యులకు కేటాయించిన గుర్తులు**

ఇక వార్డుసభ్యులకు గౌను, గ్యాస్ పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలెండర్, బీరువా, ఈల, కుండ, డిషా యాంటెనా, గరాటా, మూకుడు, ఐస్క్రీమ్, గాజుగ్లాస్, పోస్టు డబ్బా, కవరు, హాకీ స్టిక్ బంతి, నెక్టీ, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంభం, కెటిల్ గుర్తులు ఉన్నాయి. సర్పంచ్ అభ్యర్థుల బ్యాలెట్ పత్రా న్ని గులాబీ రంగు పేపర్లు, వార్డు సభ్యులకు తెల్ల రంగు బ్యాలెట్ పేపర్లు ముద్రించారు.